ఉద్యోగులకు విరమణ తప్పదు

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 29 : ఉద్యోగులకు విరమణ తప్పదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు అన్నారు. జ్యూడీషియల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి విరమణ సందర్భంగా పట్టణంలోని ఓ పంక్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయశాఖ ఉద్యోగులు ఐక్యంగా సాగినప్పుడే సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు, రాష్ట్ర న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సుబ్బయ్య, భువనగిరి జిల్లా కోర్టుల న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యేల పరామర్శ

నిరంజన్‌గౌడ్ కుటుంబీకులతో మాజీ ఎమ్మెల్యేలు శేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్, సెప్టెంబర్ 29 : మండలంలోని మల్కాపురం గ్రామంలో ఇటీవల మృతిచెందిన గిర్కటి సత్తయ్యగౌడ్ దశదిన కర్మలో ఆదివారం మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్, అయన కుటుంబీకులకు సానుభూతి తెలిపారు. నిరంజన్ కుంటుబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మస్తాన్ యాదవ్, నాయకులు చిన్నం బాలరాజు, శ్రీధర్, సాయికిరణ్ పాల్గొన్నారు.

కృష్ణ కౌండిన్యకు సాహితీ పురస్కారం

సాహితీ పురస్కారం అందుకుంటున్న కృష్ణ కౌండిన్య

రామన్నపేట, సెప్టెంబర్ 29 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ తండు కృష్ణకౌండిన్యకు జయజయసాయి ట్రస్ట్ చిలుకలూరిపేట వారి జాతీయ పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని చిలుకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు అందజేశారు. ఉభయ రాష్ట్రాల్లో సాహిత్య, సామాజిక రంగాల్లో చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణ కౌండిన్యను పద్మశ్రీ పురస్కార గ్రహీత కూరెళ్ల విఠలాచార్య, శ్రీహిందూ కళాశాల ప్రధానాచార్యులు పనకంటి భాస్కర్‌రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు బి.సంజీవ, సాహితీ మిత్రమండలి ప్రధాన కార్యదర్శి బాసరాజు యాదగిరి, సాహితీవేత్తలు పెరుమాళ్ల ఆనంద్, సాగర్ల సత్తయ్య, కళాశాల అధ్యాపకులు ఆయనను అభినందించారు.

రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పాండు

అడ్డగూడూరు, సెప్టెంబర్ 29 : రైతులకు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు దాసరి పాండు అన్నారు. మండలంలోని డి.రేపాక గ్రామంలో ఆదివారం నిర్వహించిన సీపీఎం గ్రామ మహాసభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతుందరికీ రుణమాఫీ చేయాలన్నారు. పంటలు కోతకు వస్తున్నా రైతు భరోసా ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా శీలం శ్రీనును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్, నాయకులు వల్లంభట్ల శ్రీనివాస్‌రావు, చిత్తలూరి మల్లయ్య, స్వామి పాల్గొన్నారు.

బేగంపేట వాగులో ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు

బేగంపేట వాగులో నీళ్లు వెళ్లడానికి వేసిన పైపులు

రాజాపేట, సెప్టెంబర్ 29 : మండలంలోని బేగంపేట వాగులో బ్రిడ్జి నిర్మాణ పనులు కొనసాగుతుండడంతో ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేశారు. ఎగువ నుంచి వస్తున్న కాళేశ్వరం జలాలతో తుర్కపల్లి మండలంలోని గంధమల్ల చెరువు నాలుగు రోజుల నుంచి అలుగు పోస్తుంది. ఆ వరద తాకిడికి బేగంపేట వాగులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన దారికి గండి పడి రాకపోకలు నిలిచిపోయాయి. దాంతో వాగులో ప్రత్యామ్నాయ దారి ఏర్పాటు కోసం పనులు కొనసాగుతున్నాయి.

పైనుంచి వచ్చే వరద నీళ్లు వెళ్లడానికి ప్రత్యేక పైపులైన్ వేస్తున్నారు. మరో రెండ్రోజుల్లో ప్రత్యేక దారి ఏర్పాటు చేసి ఇబ్బందులు తొలగిస్తామని సంబంధిత కాంట్రాక్టర్ తెలిపారు.

'జమిలి ఎన్నికలు సరైనవి కాదు'

ఆత్మకూరు(ఎం) : తుక్కాపురంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి భిక్షం

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 29 : జమిలి ఎన్నికల విధానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలుపడం సరైనది కాదని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. మండలంలోని తుక్కాపురంలో ఆదివారం జరిగిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం ఫెడరల్ వ్యవస్థ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మల్లెల శ్రీశైలం, నాయకులు ఎరుకల పాపయ్యగౌడ్, చంద్రయ్య, అభిలాశ్, లావణ్య పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో బహుమతి

ఆలేరు రూరల్, సెప్టెంబర్ 29 : మహ్మద్ ప్రవక్తపై హైదరాబాద్‌లో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో కొలనుపాకకు చెందిన ఎస్ఏఎఫ్ తవ్వకాల్ ఫౌండేషన్ చైర్మన్ సయ్యద్ అస్లాముద్దీన్ ప్రథమ స్థానంలో విజేతగా నిలిచారు. ఆదివారం హైదరాబాద్ నాంపల్లిలో ఎమ్మెల్యే మహ్మద్ మజీద్ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ప్రథమ బహుమతి అందుకున్న అస్లాముద్దీన్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

యాదగిరిగుట్టలో భక్తుల సందడి

ఆలయ క్యూలైన్‌లో భక్తులు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 29 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొన్నది. సెలవు కావడంతో స్వయంభూ పంచనారసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. భక్తులతో తిరుమాఢవీధులు, క్యూ కాంప్లెక్స్ సందడిగా మారాయి. క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల, లక్ష్మీ పుష్కరిణి, కల్యాణకట్ట, బస్టాండ్, శివాలయం భక్తులతో కిటకిటలాడాయి. స్వామి వారి ధర్మ దర్శనానికి 2గంటలు, వీఐపీ దర్శనానికి గంట సమయం పట్టిందని భక్తులు వెల్లడించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వారులను కొలుస్తూ అర్చకులు హోమం జరిపారు. స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవ అత్యంత వైభవంగా సాగింది. ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణ తంతు చేపట్టారు. ప్రధానాలయం ముఖ మండపంలో స్వామివారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులతో సువర్ణ పుష్పార్చన జరిపించారు. బంగారు పుష్పాలతో దేవేరులకు అర్చన చేశారు. సాయంత్రం స్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.23,91,215 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

3నుంచి శరన్నవరాత్రోత్సవాలు

వచ్చే నెల 3నుంచి 12వరకు అనుబంధ పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు వెల్లడించారు. నవరాత్రి పూజల్లో భాగంగా పాల్గొనే భక్తులు రూ.1,116 చెల్లించాలని సూచించారు. ఒక్కరోజు సప్తశతి పారాయణంలో పాల్గొనాలంటే రూ.116, లక్ష పుష్పార్చనలో రూ.116 చెల్లించి పాల్గొనాలని తెలిపారు. ఈ సందర్భంగా తొమ్మిది రోజులపాటు భక్తులతో నిర్వహించే శ్రీరుద్ర హోమం రద్దు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మాట్లాడుతున్న అంజిరెడ్డి

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 29 : ఎకరానికి రూ.15వేల రైతుభరోసా అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 9నెలలు గడుస్తున్నా నేటికీ పెట్టుబడి సాయం ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు ఏనుగు అంజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని సగం మందికి కూడా చేయలేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయని, నేడు అపరిశుభ్రంగా మారడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో మాజీ సర్పంచులు నాగుల యయాతిరాజు, మల్లెల పర్వతాలు, బీఆర్ఎస్ మండల నాయకులు రవి, ఏనుగు చంద్రారెడ్డి పాల్గొన్నారు.

మహమ్మాయి యూత్ అసోసియేషన్ కమిటీ

ఉదయ్ కిశోర్

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 29 : మున్సిపాలిటీలో మహమ్మాయి యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అల్లి ఉదయ్‌కిశోర్, గౌరవాధ్యక్షుడిగా బోగ భానుప్రకాశ్, ఉపాధ్యక్షుడిగా బాలిని ధనుంజయ, కోశాధికారిగా మచ్చ శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా చిట్టిపోలు మహేశ్, సహాయ కార్యదర్శిగా అందె సాయి, డైరెక్టర్లు బడుగు శ్రీకాంత్, కడవేరు వినయ్, కుర్రె సందీప్, సుంచు సాయిరాం, వల్లాల శివకుమార్, గౌరవ సలహాదారులుగా మచ్చ నరేశ్, దొంత నవీన్, వేముల లక్ష్మణ్, గుండేటి అనిల్, సీత చందు, బాలిని విఘ్నేశ్వర్, చిటుకుల రమేశ్ ఎన్నికయ్యారు.

పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలి : సీపీఎం

మోటకొండూర్, సెప్టెంబర్ 29 : రైతులు పండించిన పత్తి, వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొలగాని జయరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని, సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం సరికాదని అన్నారు. అనంతరం పార్టీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వడ్డెబోయిన మహేందర్, సహాయ కార్యదర్శిగా చెరుకు అనిల్ ఎన్నికయ్యారు. మహాసభలో పార్టీ నాయకులు కొల్లూరు ఆంజనేయులు, బోగ రమేశ్, చిన్నబత్తిని రోమన్, బందెల పోషయ్య, బాల్ద యాదగిరి, సాయిలు, ఉపేందర్, యాదయ్య, శ్రీనివాస్, నరసింహాచారి, లక్ష్మి పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీని బలోపేతం చేయాలి

– సంఘం ఉమ్మడి రాష్ట్రాల ఉపాధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి

ఆలేరు టౌన్, సెప్టెంబర్ 29 : ఐఎన్‌టీయూసీని బలోపేతం చేయాలని ఆ సంఘం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఉపాధ్యక్షుడు జనగాం ఉపేందర్‌రెడ్డి అన్నారు. ఉపేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం రాకముందే కార్మికుల హక్కుల కోసం 1947లో ఐఎన్‌టీయూసీ ఏర్పాటైందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఆలేరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, నాయకులు పోరల సతీష్, మన్నె సంతోష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు వ్యవసాయ 'ఉత్పత్తులపై శిక్షణ

మోత్కూరు, సెప్టెంబర్ 29 : గిడ్డంగుల్లో నిల్వ చేసిన వ్యవసాయ ఉత్పత్తులు – రుణాలపై మండలంలోని పాటిమట్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రైతులకు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బి.అనిల్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగి పంటల సాగులో పాటించాల్సిన మెళకువలు, వరి, పత్తి సాగులో అధిక దిగుబడి పొందుటకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో శిక్షణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణలో మండల పరిసర గ్రామాల రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తుర్కపల్లిలో భగత్‌సింగ్ జయంతి

తుర్కపల్లి, సెప్టెంబర్ 29 : దేశ స్వాతంత్ర్యం కోసం ఉరికొయ్యను ముద్దాడిన భరత మాత ముద్దుబిడ్డ భగత్‌సింగ్ జయంతిని ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్యా సంతోష్‌నాయక్, నాయకులు శేఖర్‌నాయక్, శ్రీనునాయక్, వినోద్‌నాయక్, సుధాకర్‌నాయక్, రామ పాల్గొన్నారు.

కొలనుపాకలో కంటి వైద్య శిబిరం

ఆలేరు రూరల్, సెప్టెంబర్ 29 : మండలంలోని కొలనుపాకలో సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్వీప్రసాద్ కంటి దవాఖాన సహకారంతో ఆదివారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 233 మందికి కంటి వైద్య పరీక్షలు చేసి అవరసం ఉన్నవారికి కండ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వంశీధర్ రావు, రాజీవ్, భరత్, సూరజ్, రాజు, దిలీప్ పాల్గొన్నారు.

ఊర్లో బడి ఉన్నా.. పక్కూరికి పయనం

● చదువు చక్కగా చెప్పడం లేదని ఆరోపణ

● సింగారం నుంచి చామాపురం సర్కారు బడికి వెళ్తున్న విద్యార్థులు

సింగారం నుంచి చామాపురం పాఠశాలకు ఆటోలో వెళ్తున్న విద్యార్థులు

ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 29 : ఉన్న ఊరిలో ప్రభుత్వ పాఠశాల ఉన్నప్పటికీ కొంతమంది పిల్లలు పక్క ఊరి సర్కారు బడికి పోతున్నారు. మండలంలోని సింగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను గత ప్రభుత్వం మన ఊరు – మన బడి కార్యక్రమం ద్వారా సుమారు రూ.5లక్షలతో అభివృద్ధి చేసింది. దీనికితోడు ఉపాధ్యాయులు మంచిగా బోధించడంతో 2020 – 21 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో 40మంది విద్యార్థులు చదువుకునేవారు. అయితే.. 2022లో కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు మంచిగా బోధించడంలేదని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామంలోని 14మంది పిల్లలను మోటకొండూర్ మండలంలోని చామాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పంపిస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.

సింగారం పాఠశాలలో గతంలో 40మంది విద్యార్థులు ఉండగా.. నేడు 16మంది మాత్రమే చదువుకుంటున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడంతోపాటు ఉత్తమ విద్యను అందివ్వకపోవడంతో వేరే గ్రామంలోని పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు పేర్కొంటున్నారు. ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నారు.

చామాపురం బడికి పోతున్నాం

మా ఊర్లో ఉన్న పాఠశాలలో ఒక సంవత్సరం చదువుకున్నా. అప్పుడున్న ఉపాధ్యాయులు పాఠాలు మంచిగా చెప్పారు. తర్వాత వచ్చిన ఉపాధ్యాయులు మంచిగ చెప్పకపోవడంతోపాటు ట్యూషన్ కూడా చెప్పలేదు. అందుకే చామాపురంలో ఉన్న పాఠశాలకు వెళ్తున్నాం. మా గ్రామంలోని కొంత మంది పిల్లలతో కలిసి రోజూ ఆటోలో వెళ్లి చదువుకుంటున్నాం. చామాపురం పాఠశాల ఉపాధ్యాయులు అర్థమయ్యే విధంగా మంచిగా చదువు నేర్పించి ట్యూషన్ చెప్తున్నారు. 5వ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశానికి కూడా శిక్షణ ఇస్తున్నారు.

– పంజాల మైత్రి, 4వ తరగతి విద్యార్థిని, సింగారం

వచ్చే సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేస్తాం

సింగారం పాఠశాలలో గతంలో 40మంది విద్యార్థులు ఉండగా.. ప్రస్తుతం 16మంది మాత్రమే ఉన్నారు. గ్రామ ప్రజలందరి సహకారంతో వచ్చే విద్యా సంవత్సరం గ్రామంలోని బడిఈడు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేస్తాం. విద్యార్థులకు మంచి విద్య అందిస్తాం. ప్రభుత్వం ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి.

– బ్లెసీ, హెచ్ఎం, సింగారం పాఠశాల

కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

● సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

రామన్నపేట, సెప్టెంబర్ 29 : అదానీ గ్రూప్ ఏర్పాటు చేయనున్న అంబుజా సిమెంట్ కాలుష్య పరిశ్రమకు వ్యతిరేకంగా మండలంలోని పరిసర గ్రామాల ప్రజలు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని వెల్లంకి, కొమ్మాయిగూడెం గ్రామాల్లో ఆదివారం సీపీఎం గ్రామ శాఖ సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ముందుగా మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జెండాను ఎగురవేసి అమరవీరుల చిత్రపటాలకు జోహార్లు అర్పించారు. అనంతరం జహంగీర్ మాట్లాడుతూ రామన్నపేట – కొమ్మాయిగూడెం రెవెన్యూ పరిధిలో లాజిస్టిక్ పార్క్ పేరుతో రైతులను నమ్మించి భూములను కొనుగోలు చేసి కాలుష్య సిమెంట్ పరిశ్రమ నిర్మించాలనే ప్రయత్నం జరుగుతుందన్నారు. ధర్మారెడ్డి కాల్వ పూర్తిగాక రైతులు ఇబ్బంది పడుతుంటే.. వచ్చే అరకొర నీటిని పరిశ్రమకు ఉపయోగించుకోవాలని చూస్తున్నారని తెలిపారు. దీంతో నీళ్లు అందక భూములు బీడుగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్టోబర్ 23న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అడ్డుకోవాలన్నారు. బ్రిటీష్ కాలం నాటి గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ గవర్నర్లు బీజేపీ ప్రభుత్వానికి వంతపాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు ప్రయత్నం చేశారని ఆరోపించారు. కార్యక్రమాల్లో సీపీఎం జిల్లా నాయకుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు కూరెళ్ల నర్సింహాచారి, వనం ఉపేందర్, బోయిని ఆనంద్, నర్సింహ, సుమలత, వెంకటేశ్వర్లు, రవీందర్, అచ్చాలు, కాటమయ్య, నాగయ్య పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను అవమానించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న తిరుమలేశ్

మోత్కూరు, సెప్టెంబర్ 29 : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మెదక్ జిల్లాలో ప్రొటోకాల్ పాటించకుండా అవమానించిన అధికారులను సస్పెండ్ చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు దాసరి తిరుమలేశ్ అన్నారు. మోత్కూరులో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. అత్యున్నతమైన పదవిలో కొనసాగుతున్న వారిని అవమానించడం హేయమైన చర్య అన్నారు. ఈ రకంగా దళితుల హక్కులను అధికారులు కాలరాస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను అవమానపర్చిన అధికారులపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దళిత సంఘాల నాయకులు కూరెళ్ల వీరపెద్దులు, జిట్ట సోమయ్య, గడ్డం నర్సయ్య, కూరెళ్ల రమేశ్, నర్సింహ, పల్లె నవీన్, కూరెళ్ల చంద్రశేఖర్, గుగ్గిళ్ల కృష్ణ, చెడిపల్లి నరేశ్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీక్

కొలనుపాక వాగులో లీకైన మిషన్ భగీరథ పైపులైన్

ఆలేరు రూరల్, సెప్టెంబర్ 29 : మండలంలోని కొలనుపాక పీఠాంబరం వాగులో మిషన్ భగీరథ పైపులైన్ లీకైంది. పైపు లీకైనచోట డ్రైనేజీ వాటర్ ఉండడంతో తాగునీరు కలుషితమవుతుంది. మురుగు నీరు సరఫరా అవుతుందని కాలనీవాసులు పేర్కొంటున్నారు. కలుషిత నీటితో రోగాల బారిన పడుతామని, వెంటనే పైపులైన్ లీకేజీని సరిచేయాలని కోరుతున్నారు.

ఆర్థిక సాయం

వలిగొండ : ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వలిగొండ, సెప్టెంబర్ 29 : మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన గంధమల్ల రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం పీఎన్ఆర్ ఫౌండేషన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పనుమటి మమతా నరేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.10వేలను స్థానిక నాయకులు ఆదివారం ఆ కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చేగూరి గోపాల్, చేగూరి జంగయ్య, గంధమల్ల భాస్కర్, రాజమల్లు, నారగోని అశోక్, కలుకూరి బాలనర్సింహ, కాసుల పరమేశ్, కల్కూరి వెంకటేశ్, చేగూరి నర్సింహ, పెంటయ్య, యాదయ్య పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : పట్టణంలోని హనుమాన్‌వాడకు చెందిన చేనేత కార్మికుడు మారెపల్లి శేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వీవర్స్ మార్కెట్ మర్చంట్ కమిటీ అధ్యక్షుడు గుండు శ్రీరాములు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మర్చంట్ కమిటీ ఉపాధ్యక్షుడు సంగెం నవీన్, ప్రధాన కార్యదర్శి నామాల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కస్తూరి భాస్కర్, కోశాధికారి సురపల్లి జగదీశ్, సభ్యులు నటరాజ్, క్రాంతి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని చౌళరామారం గ్రామానికి చెందిన రాయల సామేల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గ్రామ వాట్సప్ గ్రూప్ సభ్యులు రూ.22వేల నగదు పోగు చేసి మృతుడి కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో వాట్సప్ గ్రూప్ సభ్యులు ననుబోతు మల్లేశ్, రాయల భాస్కర్, తలపాక మహేశ్, మందుల మల్లేశ్, కంబాల మల్లేశ్, తోట కిష్టయ్య పాల్గొన్నారు.

ఆలేరు ప్రభుత్వ దవాఖానను వంద పడకలకు పెంచాలి : సీపీఎం

సబ్ మహాసభలో మాట్లాడుతున్న సీపీఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ఎంఏ